بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 26.12.2014 (Telugu)**

**జల్సా (సభ) లో పాల్గొను వారికి గల దుఆల నిధి, ప్రళయ దినము వరకు కొనసాగు నిధి. మన (సంఘము) జమాఅత్, జమాఅత్ కాదలచినచో ఒక మరణమును అవలంభించవలెను. మానసిక కార్యములు, మానసిక కోరికల నుండి దూరముండవలెను. అన్నిటిపై అల్లాహ్‌కు ప్రాధాన్యతనివ్వవలెను. అనేక ప్రదర్శన నిమిత్త, వృధా కార్యముల వలన మానవుడు నాశనమగును.**

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26.12.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ – లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ కృపానుసారము నేడు ఖాదియాన్ వార్షిక సభ మొదలైనది. ఇంకా ప్రపంచములోని మరి కొన్ని దేశములలో వార్షిక సభలు జరుగుచున్నవి. ఒకప్పుడు ఖాదియాన్‌లో మాత్రమే వార్షిక సభ జరిగేది. విభజన తర్వాత పాకిస్తాన్‌లో కూడ వార్షిక సభ మొదలైనది. కాని పాకిస్తాన్‌లో అహ్మదీయులు అల్లాహ్, అతని ప్రియ ప్రవక్తను స్మరించుట అహ్మదియ్య సంఘ వ్యతిరేకులు, ప్రభుత్వములకు జీర్ణము కాలేదు. కనుక పాకిస్తాన్‌లో సభలపై ఆంక్షలు విధించిరి. ఈ విధముగా తమ ఆలోచనలో పాకిస్తాన్‌లో నివసించుచున్న లక్షలాది మందిని అల్లాహ్, అతని ప్రవక్తను స్మరించుట నుండి నిలిపి వేసిరి. ప్రతి సంవత్సరము పాకిస్తాన్‌లో నివసించే అహ్మదీయుల కొరకు వార్షిక సభ వలన ఒక అసాధారణ ఉత్తేజపూరితమైన నెలగా డిశంబర్ నెల వచ్చును. అల్లాహ్ అనుగ్రహముతో వీరి భావములు అల్లాహ్ ఆస్థానములో అల్లాహ్ శుభములను ఆకిర్షంచే విధముగా ప్రవహించి ప్రతి వ్యతిరేకతను, ప్రతి కష్టమును దుమ్ము, ధూళి వలె కొట్టుకుపోయేటట్లు చేయుగాక! నేడు ప్రపంచ అహ్మదీయులు పొందుచున్న శుభముతో పాకిస్తాన్ అహ్మదీయులు కూడ ప్రయోజనము పొందుదురుగాక! ఆ కాలపు లేదా వర్తమాన ప్రభుత్వములు వ్యతిరేకులకు సహకరించి పాకిస్తాన్‌లో అహ్మదియ్య సంఘముపై ఆంక్షలు విధించి అహ్మదియ్య సంఘ ప్రగతిని నిలిపివేసిరని భావించిరి. కాని ఏమి జరిగినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన ఈ వార్షిక సభ వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికెదిగినది. అహ్మదీయులే కాదు, ప్రపంచములోని అనేక దేశముల ప్రాపంచిక నాయకులు, ఇతర మతములను విశ్వసించేవారు, పలువురు సత్యస్వభావములు గల ముస్లిములు ఇస్లాం నిజమైన బోధనను తెలిపి ఇస్లాం అందమైన బోధనను ప్రపంచానికి తెలుపుటకు మంచి కార్యక్రమముగా కొనియాడుచున్నారు. ఇది దైవ నిర్ణయములలోని ఒక నిర్ణయము. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా స్పష్టమైన పదములలో ఇట్లనిరి. ఈ సభను సాధారణ సభలుగా భావించకుము. దీని నిజమైన సహాయము, ఇస్లాం వాక్యపు విజయముపై దీని పునాది గలదు. దీని ద్వారానే ప్రపంచములో ఇస్లాం పేరు ప్రఖ్యాతలు పొందును. ఈ సభకు వచ్చేవారు తమ విద్యా, ఆచరణ స్థితులలో గొప్ప

విప్లవము కలిగే విధముగా నేర్చుకొందురు. అనంతరం ఈ విద్యా, ఆచరణ విప్లవము ప్రపంచముకు ఇస్లాం అందమును, దానిని అన్నిటి కంటే పరిపూర్ణమైన అన్ని మతాల కంటే గొప్ప మతముగా నిరూపించును. ఎందుకనగా మానవుని ప్రయత్నములే కాక అల్లాహ్ సహాయములు ఈ కార్యమును నిర్వహించును. వారు ఇంకా ఇట్లు స్పష్టపరచిరి. ఈ సంస్థ పునాది ఇటుకను అల్లాహ్ స్వహస్తముతో పెట్టెను. దీని కొరకు జాతులను సిద్ధము చేసెను. అవి త్వరలో వచ్చి ఇందులో కలియును. ఎందుకనగా ఏదియును అసాధ్యము కాని శక్తిమంతుని కార్యమిది. త్వరలోనే ఆ సమయము వచ్చును. ఈ మతములో నాస్తిక చిహ్నముండదు, నాస్తిక ఆధిక్యత, అపోహలు గల వారు, మహిమలను నిరాకరించు వారుండరు. వారిలో అనవసర, వృధా లేదా పవిత్ర ఖుర్‌ఆన్ వ్యతిరేక ప్రభావములను కలిపేవారు కూడ వుండరు. ఈ మధ్యేమార్గపు ఈ మతము కొరకు మధ్యేమార్గ భూమిని ఏర్పరచును. ఖుర్‌ఆన్ పరిచయం చేసిన మార్గమదే, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు నేర్పిన మార్గమదే. సత్యవంతులు, అమరులు, సత్కార్యుల మార్గదర్శనమదే. చెవులున్న వారు వినుము ఇదే జరుగును. సన్మార్గము పొందిన వారికి శుభాకాంక్షలు. నిశ్చయముగా ఈ సభ విప్లవమునకు కారణమగును, కావలెను కూడ.

ప్రపంచములో సభలు జరుగును. వాటిలో వివిధ జాతులు పాల్గొనును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదములను అల్లాహ్ ఆచరణాత్మకంముగా బలపరచెను. అనగా అనేక జాతులు ఇందులో వచ్చి చేరుచున్నవి. ఇప్పుడు ఖాదియాన్‌లో జరుగుచున్న సభలో 31 దేశముల ప్రాతినిధ్యము గలదు. ఆఫ్రీకా, ఆసియా, అరబ్, అరబ్బేతర, అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, సదూర తూర్పు, ద్వీపముల ప్రాతినిధ్యము గలదు. ఒక్క దేశములో అంక్షలు విధించి అహ్మదియ్య సంఘమును అరికట్టినామని వ్యతిరేకులు భావించిరి. శత్రువు అవివేకి. ఇమాముజ్జమాన్, మసీహె ముహమ్మదీ ప్రకటన చేయువారు నేను జమాఅత్‌ను స్థాపించుచున్నాని చెప్పలేదు, ఈ సంస్థ పునాది ఇటుకను అల్లాహ్ పెట్టెనని చెప్పిరి. అహ్మదియ్య సంఘ శత్రువులకు ధైర్యమున్నచో అల్లాహ్‌ను ఎదురించవలెను. మసీహ్ మౌవూద్ అల్లాహ్ ప్రియులు, వారి అల్లాహ్ ప్రత్యేక సహాయము గలదని గుర్తుంచుకొనుము. వ్యతిరేకత కంటే ముందు చేసిన వారి ఈ ప్రకటనను గమనించవలెను.

اے میرے بدخواہ کرنا ہوش کر کے مجھ پے وار "నా చెడును కోరువాడా! ఆలోచించి నాపై దాడి చేయుము"

ఒక్క ప్రభుత్వము కాదు యావత్ ప్రపంచ ప్రభుత్వములు కలిసి కూడ ప్రపంచము నుండి అహ్మదియ్యత్‌ను అంతము చేయలేవని వ్యతిరేకులు గుర్తుంచుకోవలెను. ఇన్షాఅల్లాహ్. మన యజమాని విధేయతార్హులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన సంపూర్ణ, పరిపూర్ణ నిజమైన ధర్మ స్వచ్ఛమైన బోధనను అన్ని రకాలుగా శుద్ధి చేసి స్వచ్ఛమైన రూపంలో స్థాపించుట అల్లాహ్ స్థాపించిన ఈ సంస్థ కర్తవ్యమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు కూడ అనిరి. నా సంస్థ స్వార్థపూరిత దుకాణమైనచో అది నామరూపాలు లేకుండా పోవును. కాని దేవుని తరపున అయినచో, నిశ్చయముగా దేవుని తరపుననే అయినందున యావత్ ప్రపంచము వ్యతిరేకించినా అది పెరుగును, వ్యాపించును, దైవదూతలు దీనిని రక్షించును. ఒక్క వ్యక్తి కూడ నాతో లేకున్నచో ఎవ్వడు సహాయపడక పోయినను ఈ సంస్థ అభివృద్ధి చెందునని నాకు నమ్మకము గలదు.

కనుక శత్రువులు తమ కృషితో ఈ పరంపరను ఎలా అంతము చేయును. కాని మనపై కూడ కొన్ని బాధ్యతలు గలవని మనము గుర్తుంచుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన ఈ సంస్థ

సాధారణమైనది కాదు. వారు స్థాపించిన ఈ సభలు కూడ సాధారణమైనవి కావు. ఒక వ్యక్తి అహ్మదీ అనబడుట కూడ సామాన్య విషయము కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బలహీనులు విడిచి పోయినను, మొత్తం ప్రపంచము విడిచినను అల్లాహ్ వీడడు. ఇది అతని వాగ్దానము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటనలో చేరు దావా చేయు ప్రతి ఒక్కరు అల్లాహ్ సహాయ, సహకార భాగస్వామిలగుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనను నమ్మినవారిలో కోరిన విప్లవమును తనలో సృష్టించుకోవలెను. మనము సభలో పాల్గొనుటయే సరిపోదు, తమ తమ పరిశీలన చేసుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల వారసులగు వారిలో మనము చేరవలసిన అవసరమున్నది. సభలో పాల్గొని, మూడు, నాలుగు గంటలు సభ కార్యక్రమములను విని, నినాదాలు చేసి అయిపోయినదని భావించుట సరిపోవునా. కాదు ఈ దుఆల వారసులగుటకు తమ తమ అత్మ పరిశీలన చేసుకోవలెను. మనము వినునది, ఏ వాతావరణములో ఉత్తేజము సృష్టించినామో అది తాత్కాలికమా లేదా శాశ్వతమా దానిని మన బాధ్యతలలో చేర్చుకోవలెను. అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోరిన విప్లవమును మన జీవితములో కలిగించుకోను ప్రతిజ్ఞతో మనము ప్రతి సభ నుండి లేచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులగుదుము. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులగు ప్రయత్నము, దుఆ చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సభల ద్వారా అల్లాహ్ హక్కులను చెల్లించుటకు సూచించినట్లే మానవుల హక్కులు చెల్లించుటకు కూడ ఎంతో సూచించిరి. సభలో పాల్గొనువారికి సత్కార్యము, ధర్మబద్ధము, సన్మార్గము సూచించిన తర్వాత ఎంతో కలత, శ్రద్ధతో ప్రేమానురాగము, ఆప్యాయత, పరస్పరము సోదరభావములో స్ఫూర్తిగా నిలువవలెనని బోధించిరి. నిరాడంబరతను చూపవలెను. ఒకరు మరొకరి కొరకు త్యాగమిచ్చు భావాలు కలగియుండవలెను. సత్యము, సన్మార్గ గొప్ప ప్రమాణములను నెలకొల్పవలెను. దుష్టత్వము కోరుట, దుష్ప్రవర్తనల నుండి వారు దూరముండవలెను. ఈ కోణములో గొప్ప గుణములలో మనము స్ఫూర్తిగా యున్నామా ? అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇతరుల కొరకు త్యాగము చేయుటలో మనము స్ఫూర్తిగా అగుట ప్రయత్నించుచున్నామా ? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో చూడదలచిన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో నుడివిన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ప్రదర్శించిన ఉదాహరణల నిరాడంబరత ప్రమాణములు మనలో యున్నాయా ? లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల భాగస్వాములగుటకు, అల్లాహ్ శుభములను ఆకర్షించుటకు మన ప్రయత్నములు శూన్యముతో సమానము. ఆని పెద్ద ఆశలు కలిగియున్నాము. కనుక వివిధ అహ్మదియ్య సంఘ ప్రపంచ సభలలో పాల్గొనువారు సామాన్యముగా మసీహె పాక్ నగరము కాదియాన్ సభలో పాల్గొనువారు ప్రత్యేకముగా వాస్తవముగా ఆయా దుఆలకు వారసులు కాదలచినచో సభలలో పాల్గొను వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన కలతను గుర్తుంచుకోవలెను. మనతో కోరిన దానిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివిధ చోట్ల మనకు సూచించిరి. తల్లిదండ్రుల మాటలను అధికముగా విని, వారి వినయ, విధేతయ వహించే పిల్లలే వారి దుఆలకు అధికవారసులగునట్లు మనము ప్రపంచము బంధుత్వములో కూడ చూచెదము. కనుక మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో గల బంధుత్వ ఫలములను పొందుటకు ఈ బంధములో ముందుకు వెళ్లవలెను. జల్సా (సభ) లో పాల్గొను వారికి గల దుఆల నిధి, ప్రళయ దినము వరకు కొనసాగు నిధి.

మనలో దీనితో ప్రయోజనము పొందువారు అదృష్టవంతులగుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌తో ఆశించిన విషయములను వ్యక్తపరచిన పలు ప్రవచనములను నేను ప్రవేశపెట్టెదను. వారు అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. మన (సంఘము) జమాఅత్, జమాఅత్ కాదలచినచో ఒక మరణమును అవలంభించవలెను. మానసిక కార్యములు, మానసిక కోరికల నుండి దూరముండవలెను. అన్నిటిపై అల్లాహ్‌కు ప్రాధాన్యతనివ్వవలెను. అనేక ప్రదర్శన నిమిత్త, వృధా కార్యముల వలన మానవుడు నాశనమగును.

మరల వారిట్లనిరి. అన్ని రకాల భావముల నుండి దూరముండుము. మీకు ఎదురగు ప్రతి అపరిచితుడు మిమ్ములను పరీక్షించును. మీ ప్రవర్తనలు, అలవాట్లు, స్థిరత్వము, దైవాదేశముల పాటింపు ఎలా యున్నవని చూడును. ఉత్తమముగా లేనిచో మీ ద్వారా సన్మార్గము కోల్పోవును. కనుక ఈ విషయములన్నిటిని గుర్తుంచుకొనుము. مَنۡ قَتَلَ نَفۡسًۢا بِغَيۡرِ نَفۡسٍ اَوۡ فَسَادٍ ఒకడు నిస్కారమునగా మరొకనిని హతమార్చినచో యావత్ ప్రపంచమును హతమార్చునని పవిత్ర ఖుర్ఆన్ తెలిపెను. ఇటులనే నేను తెలుపుచున్నాను. ఒకడు తన సోదరునితో సానుభూతిగా వ్యవహరించనిచో యావత్ ప్రపంచముతో సానుభూతిగా వ్యవహరించలేదని నేనంటున్నాను. విశ్వాసమును పోగొట్టుకునే విధముగా జీవితమును ప్రేమించకుము. ఆదర్శముగా చేయదలచిన ఈ జమాఅత్ పరిస్థితి కూడ అటులనే యున్నచో అతి పెద్ద ఘోరము సంభవించును. ధర్మము, ప్రపంచము ఒక చోట ఏకము కాలేదని నేను నిజముగా చెప్పుచున్నాను. సేవకురాలిగా కావచ్చును, కాని భాగస్వామిగా కాలేదు. అల్లాహ్‌తో పరిశుద్ధమైన బంధము గల వాడు ముక్కలు యాచించినట్లు ఎన్నడు వినలేదు. అల్లాహ్ అతని సంతానమును కూడ కరుణించును. (ఇది వినదగు విషయమని హుజూర్ అనిరి) బైఅత్ ప్రకారము ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చే వారే మన జమాఅత్ సభ్యులుగా భావించవలెను. ఈ ప్రతిజ్ఞనను దృష్టియందుంచుకొని ప్రయత్నించినచో అల్లాహ్ అతనికి శక్తినిచ్చును. మరల వారెంతో విచారముతో ఇట్లనిరి. మన జమాఅత్ మెత్తదనమును కేవలము నోటితోనే వ్యక్తపరచడము కాక బైఅత్ ఉద్దేశమును పూర్తి చేయవలెను. అంతర్గత మార్పును సృష్టించుకోవలెను. కేవలము నోటిమాటలతో మీరు అల్లాహ్‌ను సంతోషపెట్టలేరు. అంతర్గత మార్పు లేనిచో మీలో ఇతరులలో ఎలాంటి భేదముండదు. తమ మానసిక మార్పునకు ప్రయత్నించుము. నమాజులలో దుఆలు చేయుము. దానములు, ఇతర సత్కార్యములతో وَالَّذِيۡنَ جَاهَدُوۡا (మా మార్గములో ప్రయత్నించిన వారి) లో ప్రవేశించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ఆధ్యాత్మిక, ప్రవర్తనల ప్రమాణమును పెంచుటకు అనేక ఉపదేశములు చేసిరి. మనము వాటిని దృష్టిలో యుంచుకొని మనలో, ఇతరులలో ఒక స్పష్టమైన భేదమును కలిగించుకొనుటకు ప్రయత్నించవలెను. ఇది లేనిచో మనము బైఅత్ ఉద్దేశమును పూర్తి చేయలేము. విద్యా ప్రగతి నిస్సందేహముగా ఒక ప్రాముఖ్యత గల విషయమే కాని అల్లాహ్‌ను సంతోష పెట్టుటకు అతని ప్రేమను ఆకర్షించుటకు ఆచరణ ప్రగతి, తమ స్థితిగతులను మార్చుకొనుటకు, అల్లాహ్ ఆదేశములను తమ స్థితులలో అవలంభించువారిలో చేరవలసిన అవసరమున్నది. అల్లాహ్ వారి గురించి وَالَّذِيۡنَ جَاهَدُوۡا అనగా మనతో సమావేశమగుటకు ప్రయత్నించువారు. తమ మనసును త్యాగము చేయుచు, దుఆ, నమాజుల ద్వారా అల్లాహ్ సహాయమును యాచించుచు దానములిచ్చుచు ఈ ప్రయత్నము చేయుదురు. అల్లాహ్ సంతోషపడే ప్రతి పద్ధతిని అవలంభింతురు. ఇటువంటి వారి ఉత్సుకతను చూచి అల్లాహ్ لَنَهۡدِيَنَّهُمۡ سُبُلَنَا మేము వారికి మా

మార్గములలో వచ్చే అనుగ్రహము తప్పక ఇత్తుమని అనును. అల్లాహ్ సామీప్యము పొందుటకు ముందుగా స్వయముగా ప్రయత్నించవలసిన అవసరమున్నది. అప్పుడే అల్లాహ్ సామీప్యము కలుగును. ఈ దుఆల నుండి భాగము పొందువారిగా ఈ సభలు ఉపయోగపడును. వీటి గూర్చి మనము మన ఆత్మ పరిశీలన చేసుకొనుచు అల్లాహ్ హక్కులు, దాసుల హక్కులను చెల్లించు ప్రమాణములను మెరుగు పరచుకోవలెను. తద్వారా అల్లాహ్‌ను పొందు మార్గములను మనము త్వరగా అధిరోహించవచ్చును.

ఖాదియాన్ సభలో పాల్గొను వారికి చెప్పదలచిన మరో విషయమేమనగా సభలో పాల్గొనువారు వాతావరణము ప్రకారము పరుపులు మొ॥ తమతో పాటు తీసుకొని రావలెనని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. కావున భారతీయులు, పాకిస్తానీయులు, విదేశీయులు కూడ సాధ్యమైనంత వరకు వేడి వస్త్రములు తమతో పాటు తీసుకొని రావలెను. ఆధ్యాత్మిక వాతావరణముతో ప్రయోజనము పొందుట అసలు ఉద్దేశము. సభకు రావడం, దాని పరిసరాలతో లబ్ధి పొందుటకు కొంత ఇబ్బంది ఎదుర్కొని త్యాగమివ్వక తప్పదు. ప్రాపంచిక వసతులపై దృష్టి సారించే బదులు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన లాభములను అన్వేషించుము. తమ విశ్వాసము, నమ్మకము కొరకు దుఆ చేయుచు జమాఅత్ అభివృద్ధి, ఖిలాఫత్‌తో బంధము, ఈ బంధములో దిన దినము పెరుగుటకు దుఆ చేయగలరు. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌తో ఆశించిన వాటి కొరకు దుఆ చేయుము. విశ్వాసుల దుఆలు పరస్పరము సహాయమందించును. కనుక జమాఅత్ కొరకు, వర్తమాన ఖలీఫా కొరకు ఒకరు మరొకరి కొరకు దుఆలు చేయు వారు కూడ అల్లాహ్ శుభములకు వారసులగుదురు. ఇన్షాఅల్లాహ్. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్ కొరకు చేసిన దుఆలతో మీరు చేసిన దుఆలు తోడగును. విజయవంతముగా సభ ముగియుటకు, శత్రువుని కుట్ర అతని పైనే తిరిగి పడుటకు దుఆ చేయుము. ఎందుకనగా శత్రువు ఎక్కడైనా ఏమైనా చేయును. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యం, ఉద్దేశము త్వరగా పూర్తి అగునట్లు చూచుటకు దుఆ చేయగలరు. దివారాత్రులు దైవస్మరణలో గడపగలరు. అప్పుడే సభలో పాల్గొను ఉద్దేశమును పూర్తి చేయగలరు. అల్లాహ్ వీరందరికి అనుగ్రహమివ్వుగాక! ప్రపంచము మసీహె ముహమ్మదీతో కలిసి హ(జత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేరు దృశ్యమును మనము చూచెదము కాక!

నమాజుల తర్వాత విశ్రాంత ముబల్లిఘ్ గౌ॥ షంషేర్ సూఖియా గారి పరోక్ష అంత్యక్రియ నమాజు చేయించెదను. 24 డిశంబర్ 2014 తేదీన వీరు మారీషస్‌లో మృతి చెందిరి. اناللهوانااليهراجعون ఎంతో నిస్వార్థపరులు, సాధారణ వ్యక్తిగా యుండిరి. నాకింకా గుర్తున్నది. జల్స సాలానా సందర్భమున రబ్వాలో విద్యాభ్యాస కాలములో మేము కలిసే డ్యూటీలు ఇచ్చేవారము. అతి నిరాడంబరత గల వ్యక్తి. ప్రతి ఒక్కరిని ఆనందముగా పలకరించేవారు. చాలా సంతోషకర, గౌరవ మర్యాదలు గల స్వభావము కలిగియుండిరి. విద్యా ప్రేమికులు. అల్లాహ్ వారి అంతస్తులను పెంచి, క్షమాగుణముతో వ్యవహరించుగాక! (ఆమీన్)

☼☼☼

*Summary: Nashr-o-Isha'at, Translation : Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)